రాష్ట్రంలో సాగు నీరు, కరెంట్ కష్టాలు

● మా వ్యవసాయ బావి వద్ద శుక్రవారం 27 సార్లు కరెంట్ పోయింది

● మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సంగారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్, మార్చి 1: ప్రతి వృత్తికి, రాజకీయాలకు సంబంధం ఉంటుందని.. గతంలో వలసలు పోయిన దుస్థితి నేడు మళ్లీ పునరావృతం అవుతున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన సూర్యాపేట ప్లంబర్స్ వర్కర్స్ యూనియన్ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 30 లక్షల మందికి పైగా ఇతర రాష్ట్రాల వారికి పనులు కల్పించగా, ప్రస్తుతం వారు పనులు లేక తిరుగుముఖం పట్టారని తెలిపారు. నేడు నీళ్లు లేక రైతుల పంటలు ఎండిపోతున్నాయని, తాను మంత్రిగా ఉన్నప్పుడు ఒక్క ఫోన్ చేస్తే నీళ్లు వచ్చాయని చెప్పారు. నేడు నీటి కోసం కొట్లాడాలని రైతులు ఫోన్లు చేస్తున్నారని, కొట్లాడి నీళ్లు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కరెంట్ కూడా ఉండడం లేదని, శుక్రవారం మా వ్యవసాయ బావి వద్ద ఉంటే 27 సార్లు కరెంట్ పోయి వచ్చిందని జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ప్లంబర్లకు కూడా గతంలో ఉన్న పని నేడు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను విద్యాశాఖ మంత్రిగా ఉన్నప్పుడు ప్లంబర్ పనికి సంబంధించిన కోర్సు యూనివర్సిటీలో ఒక సబ్జెక్ట్‌గా పెట్టాలని అనుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు రాచకొండ నాగరాజు, ఉపాధ్యక్షుడు గొట్టిపర్తి వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఎండీ.బషీర్, కోశాధికారి లింగంపల్లి సైదులు, సహాయ కార్యదర్శి మెంతబోయిన మల్లేశ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, శనగాని గోవర్ధన్ పాల్గొన్నారు.

మాజీ మంత్రికి వినతి..

నాగారం: మండల కేంద్రంలోని లింగమంతుల స్వామి గుడి అభివృద్ధి పనుల కోసం పలువురు యాదవులు శనివారం మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డిని కలిశారు. సానుకూలంగా స్పందించిన మాజీ మంత్రి.. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.గొల్లపాక పూలమ్మ, నూక నరేశ్, పాక శ్రీను, గంట నర్సయ్య, కన్నెబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ..

ఆత్మకూర్.ఎస్: మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గుద్దేటి జాన్‌రెడ్డి తండ్రి సంగారెడ్డి, దుబ్బగూడెనికి చెందిన కొప్పుల లింగారెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబ సభ్యులను శనివారం రాత్రి మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శించారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావు, సింగిల్ విండో చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ జీడి భిక్షం, బీఆర్ఎస్ నాయకులు బత్తుల ప్రసాద్, మిర్యాల వెంకటరెడ్డి, సోమిరెడ్డి వెంకటరెడ్డి, మిర్యాల చంద్రశేఖర్‌రెడ్డి, తంగెళ్ల రంగారెడ్డి, ముదిరెడ్డి అనిల్‌రెడ్డి, కసగాని బ్రహ్మం, బోళ్ల వెంకటరెడ్డి, గిల కత్తుల సోమయ్య, ముద్దం మధుసూదన్‌రెడ్డి, సోమిరెడ్డి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జీతాల కోసం సువెన్ ఫార్మా కంపెనీ కార్మికుల ఆందోళన

ఆందోళన చేస్తున్న కార్మికులు

సూర్యాపేట రూరల్, మార్చి 1: సూర్యాపేట పట్టణ పరిధిలోని దాసాయిగూడెం గ్రామ శివారులో ఉన్న సువెన్ ఫార్మా కంపెనీ ఎదుట కార్మికులు శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు నెలలో 30 రోజులు పనిచేసినప్పటికీ యాజమాన్యం గత కొన్ని నెలలుగా 20 రోజులకు మాత్రమే జీతాలు ఇస్తున్నదని ఆరోపించారు. కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్న సువెన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని, నెల రోజుల పనికి జీతాలు చెల్లించేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

'మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి'

బండ్లపల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళా బృందం

తిరుమలగిరి, మార్చి 1: గంజాయి, డ్రగ్స్ వంటి మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతూ తెలంగాణ సాంస్కృతిక కళా బృందం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని బండ్లపల్లి గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి జిల్లా టీమ్ లీడర్ పాలకుర్తి శ్రీకాంత్, కళా బృందం సభ్యులు ఈర్ల సైదులు, గడ్డం ఉదయ్, వెన్నెల నాగరాజు, మాగి శంకర్, పాక ఉపేందర్, ఎం.వేణు తదితరులు పాల్గొన్నారు.

'రైతాంగ సమస్యలపై పోరాడాలి'

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్

గరిడేపల్లి, మార్చి 1: రైతుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు సాగించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ ఆ సంఘం నాయకులకు పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గానుగబండ గ్రామంలో నిర్వహించిన గ్రామ రైతు సంఘం మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు చేస్తామని రైతులను నమ్మించి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఇప్పుడు రైతులను పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. రైతుల ఎదుర్కొంటున్న సమస్యలపై పాలకులు శ్రద్ధ చూపాలని కోరారు. అనంతరం సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. మహాసభలో సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకులు మెండే వెంకటేశ్వర్లు, పోకల ఆంజనేయులు, షేక్ నబీసాహెబ్, అచ్చయ్య, ముండ్ల కోటయ్య, పోకల నర్సింహారావు, పంగ సైదయ్య, శ్రీను, పెంటయ్య, నాగరాజు, సైదులు, లింగరాజు పాల్గొన్నారు.

రంజాన్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

మాట్లాడుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, మార్చి 1: రంజాన్ మాసం వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. రంజాన్ మాసం ఏర్పాట్లపై శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అధికారులు, ముస్లిం మతపెద్దలతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 2 నుంచి మొదలయ్యే రంజాన్ మాసం సందర్భంగా ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల్లో మసీదు, ఈద్గాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని, మురికి కాల్వల్లో చెత్తను తొలగించి దోమలు లేకుండా స్ప్రే చేయాలని, టాయిలెట్స్ శుభ్రంగా ఉంచాలని, వీధి దీపాలు వెలిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు మినహాయింపులు ఇవ్వాలని అధికారులకు సూచించారు. దుకాణాలు, హోటళ్లు ఎక్కువ సమయం తెరిచి ఉంచే విషయంలో మున్సిపల్, లేబర్, పోలీసుశాఖ అధికారులు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. అవసరం ఉన్నచోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసు శాఖ అధికారులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, జిల్లా మైనార్టీ అధికారి జగదీశ్వర్‌రెడ్డి, డీఎంహెచ్ఓ కోటాచలం, ఆర్డీఓలు వేణుమాధవరావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, డీఎస్పీ రవి, మున్సిపల్ కమిషనర్లు, మతపెద్దలు, ఇమామ్‌లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

తొండ గ్రామాన్ని సందర్శించిన అసిస్టెంట్ జియాలజిస్ట్

గ్రామస్తులతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న అసిస్టెంట్ జియాలజిస్ట్ విజయరామారావు

తిరుమలగిరి, మార్చి 1: మండలంలోని తొండ గ్రామంలో గ్రామ సభ తీర్మానం లేకుండా ప్రైవేట్ కంపెనీకి మైనింగ్ అనుమతులు ఇవ్వడంపై ఇటీవల గ్రామస్తులు ధర్నాలు నిర్వహించి పనులను అడ్డుకున్నారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా మైనింగ్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. దాంతో కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అసిస్టెంట్ జియాలజిస్ట్ విజయరామారావు శనివారం తొండ గ్రామంలోని మైనింగ్ ప్రాంతాన్ని పరిశీలించి గ్రామస్తులతో మాట్లాడారు. నివేదికను కలెక్టర్‌కు అందజేస్తానని తెలిపారు. కార్యక్రమంలో తాసీల్దార్ హరిప్రసాద్, డిప్యూటీ తాసీల్దార్ జాన్ మహ్మద్ పాల్గొన్నారు.

గంజాయి విక్రేతలకు రిమాండ్

సూర్యాపేట రూరల్, మార్చి 1: ముగ్గురు గంజాయి విక్రేతలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు రూరల్ సీఐ రాజశేఖర్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీఐ వివరాలను వెల్లడించారు. మండలంలోని కేసారం గ్రామానికి చెందిన మెంతబోయిన గణేశ్, గొర్ల శివారెడ్డి, మామిడి గోపి, రామారం గ్రామానికి చెందిన పబ్బు వినయ్ అలియాస్ వినీత్ శనివారం కేసారం గ్రామ శ్మశానవాటిక వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పెట్రోలింగ్ పోలీసులు ముగ్గురిని పట్టుకున్నారు. వారిని విచారించగా ఒడిశా రాష్ట్రం నుంచి ఆనంద్ అనే వ్యక్తి సహకారంతో గంజాయి తీసుకొచ్చి స్థానికంగా విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నారు. మామిడి గోపి, ఒడిశాకు చెందిన ఆనంద్ పరారీలో ఉన్నారని సీఐ తెలిపారు. నిందితుల నుంచి 2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

సూర్యాపేట రూరల్, మార్చి 1: రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని టేకుమట్ల వద్ద శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. టేకుమట్ల వద్ద జాతీయ రహదారి దాటుతున్న వ్యక్తిని గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రుడిని స్థానికుల సాయంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

'అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలి'

గరిడేపల్లి, మార్చి 1: అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీచర్లకు గత 10 ఏండ్లుగా గ్యాస్ బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే బిల్లులు చెల్లించాలన్నారు. టీచర్లకు కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ.3 లక్షలు, ఆయాలకు రూ.2 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

'కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు'

చిల్పకుంట్లలో ఎండిన పంటలను పరిశీలిస్తున్న నాయకులు

నూతనకల్, మార్చి 1: కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు తప్పడం లేదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం అన్నారు. శనివారం చిల్పకుంట్ల, నూతనకల్, ఎర్రపహాడ్ గ్రామాల్లో ఎండిన పొలాలను నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సారెస్పీ కాల్వల ద్వారా నీటిని విడుదల చేయక పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లింగయ్య, వెంకటముత్యం, రాములు, నారాయణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

'ధ్యానోత్సవాన్ని విజయవంతం చేయాలి'

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

చిలుకూరు, మార్చి 1: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 3,4,5 తేదీల్లో నిర్వహించే ధ్యానోత్సవాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నిర్వాహకులు శనివారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సాయంత్రం 5.30 గంటల నుంచి 7 వరకు ధ్యానోత్సవం కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అంతకుముందు కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. మిషన్ జోనల్ కోఆర్డినేటర్ వరప్రసాద్, స్వర్ణలత, అనురాధ, నారాయణరెడ్డి, శంకర్, కస్తూరి రాములు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో కేసు నమోదు

అనంతగిరి, మార్చి 1: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై శనివారం పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. బాధితురాలి అక్క ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేసున్నట్లు వెల్లడించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

చింతలపాలెం, మార్చి 1: ఏపీలోని వత్సవాయి మండలం లింగాల గ్రామంలోని మున్నేరు వాగు నుంచి తెలంగాణ ప్రాంతానికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను పోలీసులు శనివారం పట్టుకున్నారు. ఎస్ఐ అంతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మున్నేరు వాగు నుంచి తెలంగాణలోని వజినేపల్లి గ్రామానికి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు వజినేపల్లి శివారులో సిబ్బందితో కలిసి కాపు కాసి ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ట్రాక్టర్లను స్టేషన్‌కు తరలించి డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

అన్నదానం

చివ్వెంల, మార్చి 1: సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని రాంకోటి తండాలో గల ఛార్లెట్ హోం అనాథాశ్రమ వ్యవస్థాపకుడు జాటోత్ డేవిడ్ రాజ్ జన్మదినం సందర్భంగా శనివారం సూర్యాపేట పాస్టర్స్ ఫెలోషిప్ వర్కింగ్ ప్రెసిడెంట్ బిషప్ దుర్గం ప్రభాకర్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. కార్యక్రమంలో గుగులోతు బాలాజీనాయక్, దాసు నాయక్, శంకర్‌నాయక్, హెప్సీబా, రంగమ్మ, ఆశ్రమ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాగారం, మార్చి 1: బ్రేకర్ మరమ్మతుల కారణంగా మండలంలోని అనంతారం, మాలిపురం, ఫణిగిరి, మామిడిపల్లి గ్రామాల్లో ఆదివారం సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ మహేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్థిక అక్షరాస్యతపై మహిళలకు అవగాహన

అర్వపల్లి, మార్చి 1: స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎల్‌డీఎం బాపూజీ, డీపీఎం ఆంజనేయులు, జాజిరెడ్డిగూడెం బ్యాంక్ మేనేజర్ రామకృష్ణ, ఏపీఎం మల్లేశ్, సీసీ నాగయ్య, వీఓఏలు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ముస్లిం కమిటీ ఎన్నిక

మఠంపల్లి, మార్చి 1: మఠంపల్లి మండల ముస్లిం కమిటీ ఎన్నికను శనివారం మండల కేంద్రంలో ముస్లిం మతపెద్దలు మౌలానా అబ్దుల్ ఖాదీర్, మౌలానా అబ్దుల్ రహీం సమక్షంలో నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా పెదవీడుకు చెందిన సయ్యద్ వహబ్, ఉపాధ్యక్షుడిగా వర్ధాపురానికి చెందిన షేక్ ఇమామ్, ప్రధాన కార్యదర్శిగా మఠంపల్లికి చెందిన షేక్ జానిబాషా, కార్యదర్శిగా రఘునాథపాలేనికి చెందిన షేక్ జాఫర్, కోశాధికారిగా మౌలానా షకీల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పోలీస్ స్టేషన్లకు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు

సూర్యాపేట అర్బన్: ప్రశ్నాపత్రాలను పరిశీలిస్తున్న డీవీఈఓ భానునాయక్

సూర్యాపేట అర్బన్, మార్చి 1: ఈ నెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన ప్రశ్నాపత్రాలను శనివారం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌కు చేర్చారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి భానునాయక్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలోని 13 పరీక్ష కేంద్రాలకు సంబంధించిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ అధికారుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్‌లో తేదీల వారీగా ప్రశ్నాపత్రాలను భద్రపరిచినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు సురేఖ, పెరుమాళ్ల యాదయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల, మార్చి 1: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ, డీఓ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రశ్నాపత్రాలను నేరేడుచర్ల పోలీస్ స్టేషన్‌కు చేర్చారు.

కోదాడ రూరల్: కోదాడ పట్టణంలోని 8 పరీక్ష కేంద్రాలకు చెందిన చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్ల ఆధ్వర్యంలో కోదాడ పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నాపత్రాలను భద్రపరిచారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

హుజూర్‌నగర్‌లోఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

హుజూర్‌నగర్, మార్చి 1: మండలంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి శనివారం తనిఖీ చేశారు. దుకాణాల నిర్వాహకులు తప్పనిసరిగా స్టాక్ బోర్డులో వివరాలను పొందుపర్చాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఏడీఏ రవికుమార్ , మండల వ్యవసాయాధికారి స్వర్ణ పాల్గొన్నారు.

'అర్హులందరికీ రైతు భరోసాను అందించాలి'

నడిగూడెం, మార్చి 1: అర్హులైన రైతులందరికీ తక్షణమే రైతు భరోసా నిధులు జమ చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని వేణుగోపాలపురంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇంతవరకు ఎకరం లోపు ఉన్న రైతులకు కూడా చాలామందికి రైతు భరోసా అందలేదని తెలిపారు. ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రైతుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు రేఖ తిరపయ్య, సంపత్, పిచ్చయ్య, నాగయ్య, వెంకట్, వెంకయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

నేరేడుచర్ల: విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, మార్చి 1: మండలంలోని దిర్శించర్ల జడ్పీహెచ్ఎస్ పదో తరగతి విద్యార్థులకు గ్రామానికి చెందిన ముడుంబై రామానుజాచార్యులు జ్ఞాపకార్థం ఆయన సతీమణి మంగతాయారు అందించిన పరీక్ష ప్యాడ్లు, కంపాస్ బాక్స్‌లను శనివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ రెడ్డి, నేరేడుచర్ల జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం బి.మధు, క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు పూర్ణచంద్రారెడ్డి, విశ్వనాథం, సూర్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: మండలంలోని పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు నేలపట్ల స్నేహిత్‌గౌడ్ జ్ఞాపకార్థం అతని తల్లిదండ్రులు సుదర్శన్, వెంకటరమణ శనివారం పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇంద్రధనస్సు యూత్ సభ్యులు పొలంపల్లి పెద్ద సైదులు, రేఖ అశోక్, వీరమల్ల గురుస్వామి, చామకూరి పవన్, కె.గౌతమ్, లక్ష్మీనారాయణ, పొలంపల్లి చిన్న సైదులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి : ఎంఈఓ

మఠంపల్లి, మార్చి 1: విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంఈఓ వెంకటాచారి ఆకాంక్షించారు. శనివారం మండలంలోని మాంట్‌ఫోర్ట్ హైస్కూల్‌లో జరిగిన గ్రాడ్యుయేషన్ డేలో ఆయన పాల్గొని 90 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి మాట్లాడారు.పాఠశాల పూర్వ విద్యార్థులు వి.వెంకయ్యగౌడ్, ఎస్.వీరలింగం, బి.మంగమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి విరాళం

నాగారం, మార్చి 1: శాంతినగర్ గ్రామంలో ఈ నెల 23, 24 తేదీల్లో నిర్వహించే బొడ్రాయి పున:ప్రతిష్ఠ కార్యక్రమ నిర్వహణకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ వితరణ చేసిన రూ.25 వేలను బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుండగాని అంబయ్య, బీఆర్ఎస్ నాయకులు కూరం వెంకన్న, దోమల బాలమల్లు, సపేట అశోక్, యారాల నరసింహారెడ్డి, ఈదుల కిరణ్, కన్నెబోయిన మల్లేశ్, నాగుల్‌మీరా, తిగుళ్ల ప్రశాంత్, మణి, యాదగిరి, శ్రీను, హుస్సేన్, మనుమంతు, యాదయ్య, లింగయ్య, సత్త య్య, వెంకన్న, వెంకటనారాయణ పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి..

హుజూర్‌నగర్ రూరల్: పట్టణ పరిధిలోని గోవిందాపురం గ్రామంలో నిర్మిస్తున్న రామాలయానికి ఆలయ కమిటీ చైర్మన్ ఇట్టిమల్ల వెంకటేశ్వర్లు తల్లిదండ్రులు కోటయ్య, ముత్తమ్మ శనివారం రూ.50,125 విరాళంగా అందజేశారు. ఇట్టిమల్ల బెంజిమెన్, బొల్లెద్దు జైలు, జానకిరాములు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ అమరులకు నివాళి

కోదాడ రూరల్: మాదిగ అమరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ నాయకులు

సూర్యాపేట టౌన్, మార్చి 1: ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు వల్దాస్ జాని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చింతలపాటి చిన శ్రీరాములు, యాతాకుల రాజయ్య, చింత వినయ్, బొజ్జ సైదులు, ఎర్ర వీరస్వామి పాల్గొన్నారు.

కోదాడ రూరల్: ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీల ఆధ్వర్యంలో కోదాడలోని హుజూర్‌నగర్ రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఏపూరి రాజు, సత్యరాజు, కంభంపాటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ టౌన్: ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు చింతా బాబు మాదిగ ఆధ్వర్యంలో పట్టణంలోని మాదిగ వాడలో అమరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ఏర్పుల చిన్ని మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జి అబ్రహం మాదిగ పాల్గొన్నారు.

చివ్వెంల: మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు కొంగల సతీశ్ మాదిగ, ఎమ్మెస్పీ మండలాధ్యక్షుడు చెరుకుపల్లి కిరణ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి: మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగ అమరులకు నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా కో ఆర్డినేటర్ కందుకూరి సోమయ్య పాల్గొన్నారు.

నూతనకల్: మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగ అమరులకు నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జ